ఇంటింటి జ్వరసర్వే చేపట్టాలి

వైద్యాధికారులకు మంత్రి దామోదర ఆదేశాలు

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): సీజనల్ వ్యాధుల నివారణకు సత్వరమే ఇంటింటి జ్వర సర్వేను చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. మలేరియా, డెంగ్యూను నిరోధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. వైరల్ ఫీవర్ల నివారణకు అవసరమైన మందులను బాధితులకు అందజేయాలని తెలిపారు.

క్యారీ ఓవర్‌కు అవకాశమివ్వండి

- బచావత్ ట్రిబ్యునల్ 7వ క్లాజ్‌ను అమలు చేయండి
- డ్రికింగ్‌వాటర్‌లో 20శాతాన్నే పరిగణలోకి తీసుకోండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ సర్కారు లేఖ

హైదరాబాద్, జూలై23 (నమస్తే తెలంగాణ): 2023-24 నీటి సంవత్సరానికి సంబంధించి తెలంగాణ వాటాలో 7.54 టీఎంసీల జలాలు నాగార్జునసాగర్ డ్యామ్‌లో మిగిలి ఉన్నాయని, వాటిని క్యారీ ఓవర్ చేసుకునే అవకాశమివ్వాలని కృష్ణా బోర్డును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు కేఆర్ఎంబీ చైర్మన్‌కు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ఈఎన్సీ అనిల్‌కుమార్ లేఖ రాశారు. 7.54 టీఎంసీలను ఈ నీటి సంవత్సరం వాటాలో లెక్కించవద్దని సూచించారు. బచావత్ ట్రిబ్యునల్ -1 అవార్డు 7 క్లాజ్ ప్రకారం తాగునీటికి వినియోగించుకునే జలాల్లో 20శాతం మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఆయా అంశాలపై ఇప్పటికే 17వ బోర్డు మీటింగ్‌లో చర్చించామని ఈఎన్సీ గుర్తుచేశారు.

క్లస్టర్ల వారీగా సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు

- స్థలాలు గుర్తిస్తే వెంటనే మంజూరు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): మండలాన్ని క్లస్టర్లుగా విభజించి రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో ఏర్పాటు చేసి వీటిలో ప్లస్ టూ వరకు విద్యావకాశాలు ఉంటాయని చెప్పారు. సెమీ రెసిడెన్షియల్ స్కూల్ వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. మండలంలో 10 గ్రామాలకు ఒకటి చొప్పున 25 నుంచి 30 ఎకరాల్లో ఒక్కోదాన్ని రూ.80 నుంచి 100 కోట్ల వ్యయం తో నిర్మించనున్నట్టు తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండరు ప్రకటన CEE/P/SC-2x25 OHE-24-25-01, తేది: 22.07.2024 PUB/0706

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ వారు ఇ-టెండరు (ఆన్‌లైన్) కోరుతున్నారు.

క్ర.సం.01 టెండరు నం. **CEE/P/SC-2x25 OHE-24-25-01.** పని వివరణ: 160KMPH కు వేగ సామర్థ్యాన్ని పెంచడం కోసం ప్రస్తుతం ఉన్న 25KV OHEలో OHE మోడిఫికేషన్ పని కొరకు డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **సుమారు విలువ: రూ. 168,02,36,220.88, ఆన్‌లైన్ ద్వారా బయానా చెల్లింపు:** రూ. 85,51,200/- **టెండరు ఫారం ధర:** రూ. లేదు. **పూర్తిచేయు కాలం:** 18 నెలలు (పద్దెనిమిది నెలలు), **టెండరు తెరుచు ప్రదేశం:** సికింద్రాబాద్

క్ర.సం. 1. వివరణ: ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా **టెండరు ముగింపు సమయం:** 15.00 గం.లు తేది: 27.08.2024.

క్ర.సం. 2. వివరణ: ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా **టెండరు తెరుచు సమయం:** 15.30 గం.లు తేది: 27.08.2024.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండర్ల దాఖలు కోసం మా వెబ్‌సైట్ **www.ireps.gov.in** దర్శించండి. టెండరు డాక్యుమెంట్లు/సవరణ/ అనుబంధంలలో ఏవైనా సవరణలు అవసరమైతే పై వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడతాయి.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ప్రాజెక్ట్స్/సికింద్రాబాద్

టెండరు నం. 9A GSU-24-25-Sr.DEE-M-HYB & 16-Contg-24-25-Sr.DEE-M-HYB PUB/0707

దిగువ టెండర్లు ముగింపు **తేది: 20-08-2024**న **15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/మెయింటెనెన్స్/ హైదరాబాద్** వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

క్ర.సం.1. పని వివరణ: టెండరు నం. 9A-GSU-24-25-Sr.DEE-M-HYB:HYB డివిజన్- గతి శక్తి: దక్షిణ మధ్య రైల్వేలోని గద్వాల (GWD), జడ్చర్ల (JCL), షాద్‌నగర్ (SHNR), మేడ్చల్ (MED) మరియు ధర్మాబాద్ (DAB) వద్ద 12.00 m వెడల్పు ఎఫ్ఓబి ప్రతిపాదిత నిర్మాణం మరియు ఎస్కలేటర్స్ మరియు లిఫ్ట్‌లు ఏర్పాటుచేయుట- భారతీయ రైల్వేలు(పేజ్-III)పై స్టేషన్ల మేజర్ అప్‌గ్రేడేషన్- 2 సం.ల వారంటీ కాలవ్యవధి పూర్తిఅయిన తర్వాత 10 సం.ల సిఎఎమ్‌సితో పాటు ఎస్కలేటర్స్ ఏర్పాటు చేయుట. **సుమారు వ్యయం:** రూ. 12,39,87,705/-, **బయానా:** రూ. 7,69,900/-, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **ముగింపు తేది:** 20-08-2024

క్ర.సం.2. పని వివరణ: టెండరు నం. 16-Contg-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్- ZCETI/ నార్త్ లాలాగూడ వద్ద శిక్షణా సదుపాయాలు అగ్‌మెంటేషన్- ఫేజ్-II పనులు- విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ. 83,21,732/-, **బయానా:** రూ. 1,66,400/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 20-08-2024

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డు ప్రదేశం: సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/మెయింటెనెన్స్/ హైదరాబాద్ కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్- 500071.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

టెండర్ నోటీస్ నెం.G/E.29/Tr/ Tender Notice/08/2024-25, తేది: 22.07.2024 PUB/0708

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం.: GTL-TRD-29-eTN-12-2024-25. పని పేరు: గుంతకల్ డివిజన్: వివిధ ఇంజినీరింగ్ ట్రాక్ రెనివల్ పనులకు సంబంధించి ట్రాక్షన్ బాండ్ అరేంజిమెంట్స్.

సుమారు విలువ: రూ. 28,18,398/-

బయానా: రూ.56,400/-

ముగింపు తేది మరియు సమయం: 13.08.2024న 15.00 గం.కు.

గమనిక: 1. టెండర్ డాక్యుమెంట్‌ను **www.ireps.gov.in** నుండి టెండర్‌దారులు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

టెండరు ప్రకటన G/E.252/TRSO/04/2024-2025 తేది: 22.07.2024 PUB/0709

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ TRSO/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇటెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ నెం. మరియు పని పేరు: టెండర్ నెం.: G/E.252/TRSO/ 03/2024-2025. రెండు సంవత్సరాల (21 నెలల) కాలానికి ధర్మవరం స్టేషన్ వద్ద IS 1987-2002 (లేదా ఇటీవల) (గ్రేడ్ 850/425 ప్రకారం హెవీ డ్యూటి పాలిథీన్ బ్యాగులలో సిలికా శాండ్ (జల్లించినది మరియు ఆరబెట్టినది) యొక్క 15 కి.గ్రా ప్యాక్డ్ బ్యాగులలో సరఫరా చేయుట. **కాల వ్యవధి:** (21 నెలలు), **పని అంచనా విలువ:** రూ.14,03,325/-

క్ర.సం.: 02. టెండర్ నెం. మరియు పని పేరు: టెండర్ నెం.: G/E.252/TRSO/ 04/2024-2025. రెండు సంవత్సరాల (24 నెలల) కాలానికి గుంతకల్ స్టేషన్ వద్ద IS 1987-2002 (లేదా ఇటీవల) (గ్రేడ్ 850/425 ప్రకారం హెవీ డ్యూటి పాలిథీన్ బ్యాగులలో సిలికా శాండ్ (జల్లించినది మరియు ఆరబెట్టినది) యొక్క 15 కి.గ్రా ప్యాక్డ్ బ్యాగులలో సరఫరా చేయుట. **కాల వ్యవధి:** (రెండు సంవత్సరాలు), **పని అంచనా విలువ:** రూ.22,45,320/-.

ముగింపు తేది మరియు సమయం: 19.08.2024న 11.00 గం.కు

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (TRSO), గుంతకల్

టెండరు ప్రకటన PUB/0710

దిగువ పనుల కోసం **సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్** వారు భారత రాష్ట్రపతి తరపున **19-08-2024**న **15:00 గం॥** వరకు **ఇ-టెండరింగ్** ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

టెండరు తేది: 23-07-2024

క్ర.సం. 1. టెండరు నెం: N-SG-36-2024-25-AMC-DG-11. పని పేరు: నాందేడ్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలవ్యవధి కోసం SSE/Sig/నాందేడ్ & SSE/ Sig/అకోలా సెక్షన్‌లో డీజిల్ జనరేటర్ సెట్స్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. **సుమారు విలువ (రూ.):** 9,87,632/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.):** 19,800/- **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు ఫారం ధర (రూ.):** లేదు.

క్ర.సం. 2. టెండరు నెం: N-SG-36-2024-25-ARC-EI-12. పని పేరు: నాందేడ్ డివిజన్‌లో 05 సంవత్సరాల కాలవ్యవధి కోసం ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ మేక్ యొక్క SMR మాడ్యూల్స్ మరియు చార్జర్స్ 48V/25AMP యొక్క ARC (వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్). **సుమారు విలువ (రూ.):** 14,46,680/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.):** 28,900/-, **పూర్తిచేయు కాలం:** 60 నెలలు, **టెండరు ఫారం ధర (రూ.):** లేదు.

క్ర.సం. 3. టెండరు నెం: N-SG-36-2024-25-ARC-U-13. పని పేరు: నాందేడ్ డివిజన్‌లో 02 సంవత్సరాల కాలవ్యవధి కోసం డెల్టాన్ మేక్ యూనివర్సల్ ఫెయిల్ సేఫ్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్ (UFSBI) బ్లాక్ ప్యానెల్ ఇన్‌స్ట్రుమెంట్స్ 96 నెంబర్ల (48 బ్లాక్ సెక్షన్లు) యొక్క వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్. **సుమారు విలువ (రూ.):** 48,87,843/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.):** 97,800/-, **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు ఫారం ధర (రూ.):** లేదు.

పై సదరు టెండరు ముగింపు తేది: **19-08-2024న 15:00 గంటలు.**

A0898 **సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, నాందేడ్.**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

రైతు చేయని అప్పులూ మాఫీ!!

- సీఎం పేరిట మెసేజీలు రావడంతో రైతులు పరేషాన్
- కామారెడ్డిలో రుణం లేని 400 మందికి మెసేజీలు
- తమకు తెలియదంటున్న బ్యాంకర్లు
- గాయత్రి షుగర్ ఫ్యాక్టరీపైనే అనుమానాలు
- బై బ్యాక్ ఒప్పందాల పేరుతో టోకరా?
- దొంగ రుణాలు పొందినట్టు డౌట్
- 400 మంది రైతులు.. రూ.కోటిన్నర రుణాలు?
- రుణమాఫీ మెసేజ్‌లతో గుట్టు రట్టు!

నేను రుణమే తీసుకోలేదు

నేను ఏ బ్యాంకులో కూడా రుణం తీసుకోలేదు. కానీ, రూ.20,391 లోన్ మాఫీ అయినట్టు నిజామాబాద్ యూనియన్ బ్యాంక్ నుంచి ముఖ్యమంత్రి పేరిట మెసేజ్ వచ్చింది. గిట్లెట్ల అయిందని ఆరా తీసినా చెప్పెటోళ్లు లేరు. చెరుకు పర్మిట్ అగ్రిమెంట్ కోసమని షుగర్ ఫ్యాక్టరీ వాళ్లు నా పట్టాదారు పాస్ బుక్, ఫొటో, సంతకం తీసుకున్నారు. వాళ్లే నా పేరిట లోన్ తీసుకున్నట్టున్నారు.

- బొలగం వెంకటరాములు, రైతు, పోసానిపేట, రామారెడ్డి మండలం

నిజామాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలో అసలు రుణాలే తీసుకోని రైతులకు రుణమాఫీ జరిగినట్టుగా మెసేజ్‌లు రావడంతో రైతులు నిర్ఘాంతపోయారు. రామారెడ్డి, సదాశివనగర్, మాచారెడ్డి, గాంధారి మండలాల్లోని వందలాది రైతులకు రుణమాఫీ జరిగినట్టు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఆయా రైతులు స్థానిక బ్యాంకులకు వెళ్లి ఆరా తీయగా, వాటితో తమకు సంబంధం లేదని బ్యాంక్ అధికారులు తేల్చి చెప్పారు. అధికారుల వద్దకు వెళ్తే వారి నుంచీ సమాధానం లేదు. అసలు తాము రుణమే తీసుకోలేదని, మాఫీ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్న రైతులు.. తమకు తెలియకుండా తమ పేరిట ఎవరైనా రుణాలు తీసుకుని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. స్థానికంగా ఉన్న గాయత్రి షుగర్ ఫ్యాక్టరీతో రైతులకు చెరుకు పంట సాగు విషయంలో బైబ్యాక్ ఒప్పందాలున్నాయి. ఆయా రైతుల వివరాలు సదరు యాజమాన్యం వద్ద ఉన్నాయి. షుగర్ ఫ్యాక్టరీ రూపంలో తప్ప వేరే ఇతర మార్గాల్లో రుణాలు మంజూరయ్యేందుకు అవకాశాలే లేవని రైతులు భావిస్తున్నారు.

రైతుల ఆగమాగం

చెరుకు రైతుల పేరిట ఫ్యాక్టరీ యాజమాన్యం బ్యాంకుల నుంచి భారీగానే రుణాలు తీసుకున్నట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుతలో రూ.లక్షలోపు రుణాలను మంజూరు చేయగా, ఆయా మండలాల్లోని సుమారు 400 మంది రైతులకు రుణమాఫీ జరిగినట్టు మెసేజ్‌లు వచ్చాయి. రూ.26 వేల నుంచి రూ.90 వేల వరకు రుణాలు మాఫీ అయినట్టు పలువురికి సమాచారం వచ్చింది. షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం వద్ద రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతా వివరాలున్నాయి. దీంతో ఫ్యాక్టరీకి సంబంధించిన వారు ఎవరైనా రైతులకు తెలియకుండా రుణాలు తీసుకున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫ్యాక్టరీ యాజమాన్యానికి రుణాల కోసమని ఎలాంటి పత్రాలు ఇవ్వలేదని, బైబ్యాక్ ఒప్పందాలపై సంతకాలు మినహా మిగిలిన వ్యవహారాలు తమకేమీ తెలియదని రైతులు చెప్తున్నారు. బైబ్యాక్ ఒప్పందాల్లో భాగంగా ఈ తంతు చేపట్టారా? లేక రైతుల సంతకాలను ఫోర్జరీ చేశారా? అన్నది తేలాల్సి ఉన్నది. ఫ్యాక్టరీకి రైతులకు మధ్య జరిగే ఒప్పందాల్లో భాగంగా చెరుకు మొక్కలు, ఎరువులు, ఇతరత్రా సాంకేతిక సహకారాన్ని ఫ్యాక్టరీ అందిస్తుంది. పంట చేతికొచ్చిన తర్వాత యాజమాన్యమే సేకరిస్తుంది. బైబ్యాక్ ఒప్పందం ఇంతవరకు పరిమితం కాగా, రైతుల పేరిట రుణాలను స్వీకరించే అవకాశం లేదు. రైతులకు తెలియకుండా రుణాలు స్వీకరించడం అన్నది ఇప్పుడు అనుమానాలకు తావిస్తున్నది. షుగర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉద్యోగులు ఈ మోసానికి పాల్పడ్డారా? లేదంటే యాజమాన్యమే ఉద్దేశపూర్వకంగా రుణాలను తీసుకున్నదా? ఇతర వ్యక్తులెవరైనా రంగప్రవేశం చేసి రైతులను ముంచేశారా? అన్నది సమగ్ర విచారణ జరిపిస్తే తప్ప తేలే అవకాశం లేదు.

నిజామాబాద్ బ్రాంచ్ నుంచి మెసేజ్‌లు

రుణాల విషయంలో స్పందించేందుకు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఫ్యాక్టరీ బాధ్యులెవరూ ఫోన్లు ఎత్తడం లేదు. రుణాల మంజూరులో ఫ్యాక్టరీ యాజమాన్యం లేదా ఉద్యోగుల పాత్రతోపాటు బ్యాంకర్ల మద్దతు వంద శాతం ఉండే ఉంటుందని రైతులు అనుమానిస్తున్నారు. చెరుకు రైతులంతా కామారెడ్డి జిల్లాలోని స్థానిక బ్యాంకుల్లోనే ఖాతాలు తెరిచారు. షుగర్ ఫ్యాక్టరీ నుంచి చెల్లింపులు వాటి ద్వారానే అందుతున్నాయి. అయితే, రుణమాఫీకి సంబంధించిన మెసేజ్‌లు మాత్రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- నాందేవ్‌వాడ బ్రాంచ్ పేరిట వచ్చాయి. రుణాలు మాఫీ చేసినట్టు ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి పేరిట సందేశాలు రావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. 400 మంది బాధితులు ఉండగా, మొత్తం రుణం విలువ రూ.కోటిన్నర వరకు ఉండొచ్చని సమాచారం. రూ.లక్షన్నర, రూ.2 లక్షలోపు రుణాలు రద్దు అయితే అప్పుడు మరికొంత మంది రైతుల పేరిట తీసుకున్న రుణాలు వెలుగు చూసే అవకాశం ఉన్నదని సదాశివనగర్ మాజీ జడ్పీటీసీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

భారీ మోసం

బ్యాంకు అధికారులు, వ్యవసాయాధికారులతో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కుమ్మక్కై నడిపించిన ఈ తతంగంలో పెద్ద మాస్టర్ ప్లాన్ ఉన్నట్టు తెలిసింది. రైతుల సమ్మతి లేకుండానే బ్యాంకర్లు లోన్ ఎలా మంజూరు చేశారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీ మెసేజ్‌ల ఫ్యాక్టరీ అక్రమాల గుట్టురట్టయింది. మొత్తానికి రైతుల ఆందోళనతో షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కాళ్ల బేరానికి వచ్చినట్టు సమాచారం.. రైతులకు వచ్చిన మెసేజ్ ఆధారంగా చెక్కుల రూపంలో తిరిగి చెల్లింపులు జరుపుతామంటూ బేరసారాలు సాగిస్తున్నట్టు తెలిసింది.

2500 మంది పేరిట రుణాలు

ఫ్యాక్టరీ వారే 2,500 మంది రైతుల పేరిట రుణాలు తీసుకున్నారు. తొలి విడతలో 400 మంది రైతులకు మాఫీ అయింది. అసలు రుణాలు తీసుకోకుండానే మాఫీ ఏమిటో అర్థం కాక రైతులు వెళ్లి అడిగితే తమ బ్రాంచ్ నుంచి కాలేదని బ్యాంకర్లు చెప్తున్నారు. ఫ్యాక్టరీ అధికారులను అడిగితే సంస్థ తరఫున రైతుల పేరిట రుణం తీసుకున్నామని చెప్పిండ్రు.

- నారెడ్డి దశరథ్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్

మాఫీ డబ్బులు మాకే ఇవ్వాలి

నేను లోన్ తీసుకోలేదు. రూ.23,666 మాఫీ అయిందని యూనియన్ బ్యాంక్ నుంచి మెసేజ్ వచ్చింది. గతంలో మాతో అగ్రిమెంట్ చేసుకున్నప్పుడే ఇదేమిటని అడిగితే పంటకు సంబంధించినది అని వాళ్లు చెప్పిండ్రు. మా పేరిట లోన్ తీసుకున్నట్టు ఇప్పుడు తెలిసింది. ప్రభుత్వం మాఫీ చేసిన క్రాప్‌లోన్ సొమ్మును మాకే ఇవ్వాలె.

- తాడ్వాయి అశోక్, రైతు, పోసానిపేట

పట్వారీ వ్యవస్థతోనే భూ సమస్యలకు చెక్

కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్



బొడ్రాయిబజార్, జూలై 23 : పటేల్, పట్వారీ వ్యవస్థ ఉంటే భూ సమస్యలు ఉండేవి కాదని, ఆ వ్యవస్థ రద్దు కావడంతో సమస్యలు తీవ్రమయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయన భూ సమస్యతో బాధపడుతున్న సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి ఎందిన రైతు మేడం ముత్తయ్య ఇంటికి వెళ్లారు. రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వీహెచ్ సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. ముత్తయ్యకు వారసత్వంగా వచ్చిన భూమిని ఇతరులు కబ్జా చేయడం బాధాకరమని అన్నారు.

'జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరించండి'

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): జీవో 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్య సంచాలకుడు నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రాలు సమర్పించింది. మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయుల కోర్టు వివాదాలు త్వరగా పరిష్కరించి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని కోరింది. కార్యక్రమంలో జాక్టో చైర్మన్ జీ సదానంద, ఎస్టీయూ సెక్రటరీ జనరల్ మట్టపల్లి రాధాకృష్ణ, టీపీటీయూ ట్రెజరర్ జీ కృష్ణుడు, బీసీటీఏ జాక్టో బాధ్యుడు చైతన్య, బీఏటీ పర్వతరెడ్డి, ఎస్టీయూ పట్లోళ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచే ఏడు నెలల వడ్డీ వసూలు

- వడ్డీ కడితేనే రుణమాఫీ చేస్తామంటున్న బ్యాంకులు
- రుణమాఫీకి కటాఫ్ తేదీ గత డిసెంబర్ 9 అమలవుతున్నది జూలై 18 నుంచి
- ప్రతి రైతుపై వేలల్లో ఆర్థిక భారం
- ఈ ఏడాది జూలై 18ని కటాఫ్ తేదీగా మార్చాలని రైతుల డిమాండ్

హైదరాబాద్, జూలై 23(నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేటకు చెందిన రైతు ఆంజనేయులుకు రుణమాఫీ అమలైంది. రుణమాఫీకి ప్రభుత్వం నిర్దేశించిన కటాఫ్ తేదీ గత డిసెంబర్ 9 నాటికి ఆ రైతుకు అసలు, వడ్డీ కలిపి రూ.90,879 మాఫీ అయింది. రుణమాఫీ క్లియర్ చేసుకునేందుకు బ్యాంకుకు వెళ్లిన ఆ రైతుకు అధికారులు ఝలక్ ఇచ్చారు. గత డిసెంబర్ 9 నుంచి ఈ నెల 22 వరకు అదనంగా రూ.9 వేల వడ్డీ అయిందని, ఆ మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామని అధికారులు కొర్రీ పెట్టారు. ప్రభుత్వం రుణమాఫీ చేయడం ఆలస్యం చేస్తే, తామెందుకు వడ్డీ చెల్లిస్తామని ఆ రైతు ఎంత వాదించినా ప్రయోజనం లేకుండాపోయింది. చివరికి రూ.9 వేలు చెల్లించి రుణమాఫీ పూర్తి చేయించుకున్నారు. ఇది ఒక్క ఆంజనేయులు పరిస్థితి మాత్రమే కాదు.. రుణమాఫీ పొందుతున్న మెజార్టీ రైతుల పరిస్థితి ఇదే. తాము అధికారంలోకి వస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడు నెలలు ఆలస్యంగా జూలైలో ఆ ప్రక్రియను ప్రారంభించింది. 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలకు అసలు, వడ్డీ కలిపి చెల్లిస్తామంటూ ప్రభుత్వం అదే రోజును కటాఫ్ తేదీ ప్రకటించింది. దీంతో ఈ ఏడు నెలల వడ్డీని రైతులు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామంటూ బ్యాంకులు కొర్రీలు పెడుతున్నాయి. చేసేదేమీ లేక రైతులు ఆర్థికంగా భారమైనప్పటికీ ఏడు నెలల వడ్డీని చెల్లిస్తున్నారు. ఏడు నెలల వడ్డీ కింద ప్రతి రైతుపై వేలల్లో ఆర్థిక భారం పడుతున్నది. రూ.లక్ష లోపు రుణం ఉన్న ప్రతి రైతు కనీసం రూ.3 వేల నుంచి రూ.15 వేల వరకు వడ్డీ కింద చెల్లించాల్సి వస్తున్నట్టు తెలిసింది. తొలి విడతలో 11.50 లక్షల మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ చేసినట్టు ప్రభుత్వం చెప్తుండగా, వారందరూ కలిసి బ్యాంకులకు రూ.కోట్లలోనే వడ్డీ చెల్లించాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో రైతుల నుంచి కొత్త డిమాండ్ వినిపిస్తున్నది. ప్రభుత్వం రుణమాఫీని ఆలస్యం చేయడం వల్లే తమకు ఈ ఇబ్బంది ఏర్పడుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కటాఫ్ తేదీ మార్చాలని కోరుతున్నారు.

గిరిజన రైతులపై కాంగ్రెస్ నేతల దాడులు

గిరిజన రైతులను పరామర్శిస్తున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మెదక్, జూలై 23 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు తరచూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆరోపించారు. సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం షాబాద్ తండాలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి.. మెదక్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న గిరిజన రైతులను మంగళవారం ఆయన పరామర్శించారు. బాధితులతో కలిసి మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం షాబాద్ తండాలోని సర్వేనంబర్ 86లో 360 ఎకరాల భూమి ఉందని, అందులో 150 ఎకరాల్లో పట్టాలివ్వగా, మిగతా భూమిని గిరిజనులు సాగుచేసుకుంటున్న రైతులపై సోమవారం కాంగ్రెస్ నేతలు దాడి చేసి గాయపర్చారని విమర్శించారు. మెదక్ ప్రభుత్వ దవాఖానలో బుజ్జి, యమున, ప్రమీల చికిత్స పొందుతున్నారని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ అండతో కాంగ్రెస్ శ్రేణులు రెచ్చిపోతున్నాయని మండిపడ్డారు.

సీపీగెట్‌పై అభ్యంతరాల స్వీకరణ

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సీపీగెట్(టీఎస్ సీపీగెట్-2024)కు సంబంధించిన వివిధ సబ్జెక్టుల ప్రాథమిక కీని https://cpget.tsche.ac.inలో పెట్టామని సీపీగెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి మంగళవారం తెలిపారు. అభ్యంతరాలు ఉంటే నిర్దేశించిన ఫార్మాట్‌లో cpget. helpdesk @gmail.comకు 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 45 పీజీ సబ్జెక్టులకు నిర్వహించిన సీపీగెట్ పరీక్షలు 17తో ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 44,604 పీజీసీట్లు ఉన్నాయి.

మూసీ బడ్జెట్‌పై రేవంత్ యూటర్న్!

- తొలుత 1.5 లక్షల కోట్లతో సుందరీకరణ చేపడతామన్న సీఎం
- అంత భారీ బడ్జెట్ ఎందుకంటూ కేటీఆర్ ప్రశ్న
- అది కేవలం మూసీకే కాదు.. ఆర్ఆర్ఆర్, మెట్రో అన్నీ కలిపి అంటూ సీఎం వివరణ
- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా మోదీని కలుస్తా
- రేషన్‌కార్డు లేని వాళ్లకు కూడా రుణమాఫీ
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): మూసీ సుందరీకరణ బడ్జెట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి యూటర్న్ తీసుకున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తొలుత మూసీ సుందరీకరణకు రూ.1.5 లక్షల కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని సీఎం ప్రకటించారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. కాళేశ్వరం ప్రాజెక్టునే రూ.80 వేల కోట్లతో నిర్మిస్తే.. మూసీ సుందరీకరణకు అంత భారీ బడ్జెట్ ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సోమవారం తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించిన రేవంత్‌రెడ్డి దీనిపై వివరణ ఇచ్చారు. రూ.1.5 లక్షల కోట్లు కేవలం మూసీ సుందరీకరణకు మాత్రమే కాదని, ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు, సర్వీస్ రోడ్లకు రూ.15 వేల కోట్లు, మెట్రో విస్తరణ, ఐదేండ్లపాటు నిర్వహణ ఇలా అన్నింటికీ కలిపి రూ.1.5 లక్షల కోట్లు అవుతుందని తెలిపారు. ఆర్ఆర్ఆర్, మెట్రోకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయిస్తున్నప్పుడు ఆ బడ్జెట్‌ను మూసీ సుందరీకరణ బడ్జెట్‌లో కలపడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

మోదీని కలుస్తూనే ఉంటా

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగినప్పటికీ ఇకపై ప్రధాని మోదీని, ఇతర కేంద్ర మంత్రులను కలుస్తూనే ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. వారిని కలవడంలో ఎలాంటి భేషజాలు లేవని చెప్పారు. ఇచ్చింది తీసుకుంటామని, ఇవ్వని దాని కోసం కొట్లాడుతామని తెలిపారు. లిక్కర్ వినియోగం పెరిగిందంటే పేదరికం కూడా పెరిగినట్టేనని వ్యాఖ్యానించారు. రేషన్‌కార్డు లేని వాళ్లకు కూడా రుణమాఫీ చేస్తామని, ఒకవేళ సాంకేతిక కారణాలతో కాకపోతే ఫిర్యాదు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో గ్రౌండ్‌వాటర్ పెంచేందుకు పలు ఖాళీ స్థలాల్లో అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్‌లను నిర్మిస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తామని అన్నారు.

బాలలత సవాల్‌కు నేను సిద్ధమే!

- యూపీఎస్సీ నా వయసును అంగీకరిస్తుందా?
- ఎక్స్ వేదికగా స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు
- స్మితా సబర్వాల్ అభిప్రాయం వ్యక్తిగతం : భట్టి విక్రమార్క
- ఆమె వ్యాఖ్యలు దివ్యాంగులను గాయపర్చాయి : మంత్రి సీతక్క
- స్మితపై చర్యలకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదులు

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ)/బొడ్రాయిబజార్/వీణవంక/ మహబూబాబాద్ రూరల్ : ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దివ్యాంగులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన ఈ వివాదం క్రమంగా విస్తరిస్తున్నది. ఐఏఎస్‌కు రాజీనామా చేసి తనతోపాటు సివిల్స్ పరీక్ష రాయాలని, తనకంటే ఎక్కువ మార్కులు సాధించాలని సివిల్స్ ట్రైనర్ బాలలత విసిరిన సవాల్‌ను స్మితా సబర్వాల్ స్వీకరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంగళవారం పోస్టు చేశారు. 'నేను ఆమె విచిత్రమైన సవాల్‌ను స్వీకరిస్తున్నా. యూపీఎస్సీ నా పెరిగిన వయసును పరిగణలోకి తీసుకుంటుందా? అనేది సందేహంగా ఉంది. దివ్యాంగుల కోటాలో ఆమె తన ప్రత్యేక హక్కును దేనికి ఉపయోగించింది? కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను నడపడానికా? లేదా ప్రజలకు సేవ చేయడానికా? జస్ట్ ఆస్కింగ్' అంటూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ అభిప్రాయంతో కొందరు నెటిజన్లు ఏకీభవిస్తుండగా.. ఇది మంచి పద్ధతికాదని కొందరు వారిస్తున్నారు. కొందరు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ మాత్రం 'మేడమ్ మా ఫుల్ సపోర్టు మీకే' అంటూ కామెంట్లు పెడుతున్నారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై వివిధ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపీ ప్రియాంక చతుర్వేది సైతం అభ్యంతరం వ్యక్తంచేశారు. చాలా వైకల్యాలు సామర్థ్యంపై ప్రభావం చూపవు' అని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది కరుణ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వానికి ఏం సంబంధం : భట్టి

సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగుల కోటాపై చెలరేగుతున్న దుమారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం స్పందించారు. 'స్మితా సబర్వాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఏం సంబంధం'? అని ప్రశ్నించారు.

ఆ వ్యాఖ్యలపై సీఎంతో చర్చిస్తా : సీతక్క

స్మితా సబర్వాల్ ఉన్నతాధికారిగా ఉండి ఫిజికల్ ఫిట్‌నెస్ గురించి స్పందించడం తప్పని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఫీల్డ్ విజిట్ చేసే ఉద్యోగానికి, ఆఫీస్‌లో చేసే ఉద్యోగానికి తేడా ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం ఆమె సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దివ్యాంగులైన ఎంతో మంది ఐఏఎస్‌లు ఉన్నత పదవులు అలంకరించారని గుర్తుచేశారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సీఎం దృష్టికి వెళ్లే ఉంటాయని, తాను కూడా సీఎంతో మాట్లాడుతానని తెలిపారు. స్మితా సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

స్మితపై వివిధ సంఘాల ఫిర్యాదులు..

దివ్యాంగులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై చర్యలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఈ వ్యవహారంపై ఏపీ వికలాంగుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ బక్కా జడ్సన్ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో స్మితపై దివ్యాంగులు ఫిర్యాదు చేశారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల రక్షణ పోరాట సమితి నాయకుడు జంగయ్య డీజీపీ జితేందర్‌ను కోరారు. మంగళవారం సూర్యాపేట పాత బస్టాండ్ వద్ద దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. స్మితపై కేసు నమోదు చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య ఆధ్వర్యం లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్పందిస్తూ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఓ అధికారి దివ్యాంగులను కించపరచడం సరికాదని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, రామన్నపేటలోనూ దివ్యాంగులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

స్టాఫ్‌నర్స్ సీనియార్టీలో అవకతవకలు నిజమే

- ఆఫీస్ బేరర్లు, వైద్య సంస్థల సిబ్బంది కుమ్మక్కు
- స్వయంగా ఒప్పుకున్న డీపీహెచ్ కార్యాలయం
- 23 దవాఖానాలకు షోకాజ్ నోటీసులు జారీ

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): స్టాఫ్‌నర్స్ సీనియార్టీ జాబితాలో అవకతవకలు జరిగాయని స్వయంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డీపీహెచ్) కార్యాలయం ఒప్పుకున్నది. కొన్నాళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ ఆఫీసర్లు ఆరోపిస్తున్నదే నిజమని తేలింది. వాస్తవ జాబితాను దాచిపెట్టి, తప్పుడు సీనియార్టీ జాబితాను కౌన్సెలింగ్ కోసం తమ కార్యాలయానికి పంపించారని డీపీహెచ్ కార్యాలయం గుర్తించింది. కొందరు నర్సింగ్ ఆఫీసర్లు, గుర్తింపు సంఘాల ఆఫీస్ బేరర్లు, వైద్య సంస్థల సిబ్బంది కుమ్మక్కై కౌన్సెలింగ్‌ను పక్కదారి పట్టించినట్టు అనుమానిస్తున్నది. ఈ గందరగోళం వల్లనే కౌన్సెలింగ్ రసాభాసగా మారిందని, నర్సులు రోడ్ల మీదికి రావాల్సి వచ్చిందని, బదిలీల ప్రక్రియను వాయిదా వేయాల్సిన పరిస్థితి తలెత్తిందని అభిప్రాయపడింది. ఇందుకు కారకులైన వారికి డీపీహెచ్ కార్యాలయం నుంచి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. డీఎంఈ పరిధిలోని 23 దవాఖానలు, నర్సింగ్ కాలేజీల్లో పనిచేసే నర్సింగ్ ఆఫీసర్ డివిజన్ హెచ్‌వోడీలకు సోమవారం రాత్రి నోటీసులిచ్చారు. సాధారణ బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులను, ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేసినందుకు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

షోకాజ్ నోటీసులు అందుకున్న వారు..

గాంధీ, ఉస్మానియా, ఈఎన్టీ, ఫీవర్, సరోజినీ కంటి దవాఖాన, టీబీ, చెస్ట్ హాస్పిటల్, డీఎంహెచ్ సుల్తాన్ బజార్, డెంటల్ కాలేజీ, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్, అనుబంధ నర్సింగ్ కాలేజీలు, వరంగల్‌లోని నర్సింగ్ కాలేజీ, ఎంజీఎం, ఏహెచ్, హన్మకొండలోని కేఎంసీ, జీఎంహెచ్ తదితర దవాఖానల సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీలను బడిలో కలపండి: టీఆర్టీఎఫ్

హైదరాబాద్, జూలై 23 (నమస్తే తెలంగాణ): ప్రాథమిక పాఠశాలల్లోని 1, 2, 3 తరగతులను అంగన్‌వాడీ కేంద్రాలకు అనుసంధానం చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలనే ప్రాథమిక పాఠశాలల్లో కలిపి పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్టీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్, ప్రధాన కార్యదర్శి మారేడు అంజిరెడ్డి, సంఘం ప్రతినిధి కావలి అశోక్‌కుమార్ మంగళవారం విద్యాశాఖ కార్యదర్శి, కమిషనర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు.